ప్రజాశక్తి
మంగళవారం 11 ఏప్రిల్ 2023
5
శ్రీకాకుళం

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

శ్రీకాకుళం: జిల్లాలో అంగన్‌వాడీల్లో ఖాళీగా ఉన్న 127 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి కె.అనంతలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు పది, హెల్పర్ పోస్టులు 98, మినీ అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. స్థానికంగా స్థిర నివాసం కలిగిన అర్హులైన వివాహిత మహిళా అభ్యర్థులు ఈనెల 11 నుంచి 16వ తేదీ లోపు సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. జులై ఒకటి, 2022 నాటికి 21 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు ఉండాలని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టికి కేటాయించిన ప్రాంతాల్లో 21 ఏళ్లు నిండిన వారు లేని పక్షంలో 18 ఏళ్లు దాటిన వారిని అర్హులుగా గుర్తిస్తామని పేర్కొన్నారు. కార్యకర్త పోస్టుకు పదో తరగతి, హెల్పర్, మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు ఏడో తరగతి చదివి ఉండాలన్నారు. రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్ల ఆధారంగా ఎంపిక ఉంటుందని, తుది నిర్ణయం సెలక్షన్ కమిటీదేనని పేర్కొన్నారు.

'పోర్టు'తో జిల్లా అభివృద్ధి

- 19న భావనపాడు పోర్టుకు శంకుస్థాపన
- పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్
- పరిహారం చెల్లించాకే ప్రారంభానికి రండి
- మంత్రులకు స్పష్టం చేసిన మూలపేట నిర్వాసితులు

మ్యాప్‌ను పరిశీలిస్తున్న పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి - నౌపడ

రూ.మూడు వేల కోట్లతో భావనపాడు పోర్టు నిర్మాణానికి సంతబొమ్మాళి మండలంలోని విష్ణుచక్రం వద్ద ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. మండలంలోని మూలపేట, విష్ణుచక్రం గ్రామాల్లో పోర్టు పైలాన్ ఆవిష్కరణ, హెలీప్యాడ్, భూమి పూజ చేసే ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మారిటైమ్ బోర్డు ద్వారా నాలుగు పోర్టులు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో మూడు పోర్టుల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టగా, ఒక పోర్టు పిపిపి విధానంలో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రామాయపట్నం పోర్టు పనులు ప్రారంభమయ్యావని, డిసెంబర్ నాటికి మెదటి ఫేజ్ పూర్తవుతుందన్నారు. మచిలీపట్నం పోర్టుకు వచ్చే నెలలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. భావనపాడు పోర్టుకు పర్యావరణ అనుమతి ప్రక్రియ పూర్తయిందని, రెండు మూడు రోజుల్లో అనుమతులు మంజూరవుతాయన్నారు. పోర్టు నిర్మాణంతో ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయన్నారు. రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ పోర్టు శంకుస్థాపనకు ముందే నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరివల్ వలవన్, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్‌పి జి.ఆర్ రాధిక, సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకట కృష్ణారెడ్డి, తహశీల్దార్ చలమయ్య, జెడ్‌పిటిసి పి.వసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాకే ప్రారంభానికి రండి

పూర్తిస్థాయి పరిహారం చెల్లించాకే పోర్టు పనులు ప్రారంభించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. పోర్టు శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన మంత్రులు అమర్‌నాథ్, అప్పలరాజు, ఉన్నతాధికారులను మూలపేట సర్పంచ్ బాబూరావు, నిర్వాసితులు కలిశారు. పంట భూములకు ఇంకా 20 శాతం పరిహారం చెల్లించలేదని, పిడిఎఫ్ ప్యాకేజీ, జీడి మామిడి తోటలకు పరిహారం చెల్లించలేదని చెప్పారు. ఏ పరిహారమైనా ప్రారంభానికి ముందే చెల్లించాలని, తర్వాత ఎవరూ కనబడరని స్పష్టం చేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ, ఇంటి నిర్మాణ పరిహారంపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

సభా స్థలంపై రాని స్పష్టత

మూలపేటలోనే శంకుస్థాపన, బహిరంగ సభ ఏర్పాటు చేయాలని నిర్వాసితులు కోరారు. ముఖ్యమంత్రి, విఐపిల పర్యటనకు ఇబ్బంది లేదని, భారీ సంఖ్యలో ప్రజలు వస్తే ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని కలెక్టర్, ఎస్‌పి మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. మూలపేటలో శంకుస్థాపన చేసి నౌపడలో మరో హెలీప్యాడ్‌ను సిద్ధం చేసి, ఆర్ అండ్ ఆర్ కాలనీకి సేకరించిన భూమిలో సభ ఏర్పాటు చేయొచ్చని చెప్పారు. దీంతో ఆ ప్రాంతాన్ని మంత్రులు పరిశీలించారు. సిఎంఒ కార్యాలయ అధికారులతో మాట్లాడిన తర్వాత సభా ప్రాంగణంపై స్పష్టత వస్తుందని మంత్రి అమర్‌నాథ్ తెలిపారు.

అరసవల్లి సందర్శన

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని మంత్రి అమర్‌నాథ్ దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనివెట్టి మండపంలో స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి జ్ఞాపికను ఆలయ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు అందజేశారు.

విపత్తులపై అవగాహన అవసరం

విన్యాసాలు చేస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రకృతి వైపరీత్యాలు సంభవించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన అవసరమని ఎన్‌డిఆర్‌ఎఫ్ టీమ్ కమాండర్ ఎస్.కె బెహరా తెలిపారు. శ్రీకాకుళం రూరల్ మండలంలోని సాధుపేట, జాలారుపేటలో ఎన్‌డిఆర్‌ఎఫ్ పదో బెటాలియన్ ఆధ్వర్యాన సోమవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న అంశాలపై డెమో ప్రదర్శించారు. గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ విధానాన్ని స్థానికులకు వివరించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు గాయాలపాలైన వారిని సకాలంలో ఆస్పత్రికి తీసుకెళ్లాలని, ముందుగా ప్రథమ చికిత్స అందించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేంద్రకుమార్, ఎంపిడిఒ ఇ.రఘురాం, విఆర్‌ఒ కె.అప్పారావు, ఎన్‌డిఆర్‌ఎఫ్ హవల్దార్ ఎం.వి.ఆర్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

హోంగార్డుల సేవలు ప్రశంసనీయం

ఎస్‌పి జి.ఆర్ రాధిక

చెక్కును అందజేస్తున్న ఎస్‌పి రాధిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పోలీసు శాఖలో హోంగార్డులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎస్‌పి జి.ఆర్ రాధిక కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి రాధిక సోమవారం సత్కరించి ప్రశంసాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేశారని అభినందనీయమన్నారు. శేష జీవితం ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ బి.ప్రదీప్, ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు కుటుంబసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

'స్పందన'కు 169 వినతులు

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

స్పందనలో ప్రజల నుంచి స్వీకరిస్తున్న ప్రతి వినతికి సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 169 వినతులు వచ్చాయి. జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఉప కలెక్టర్ జయదేవి, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్‌తో కలిసి వినతులు స్వీకరించారు. నగరంలోని తిలక్‌నగర్ కాలనీ లింకు రోడ్డు, మురుగు కాలవల నిర్మాణం చేపట్టాలని, 3వ లైన్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కాలనీ అసోసియేషన్ కార్యదర్శి కె.శ్రీనివాసు, సహాయ కార్యదర్శులు ఎస్.రమణ, ఆర్.కె రమణ కోరారు. పోలాకి మండలం జడూరుకు చెందిన గొల్లంగి రఘురాం తమ ఇంటి పరిసర ప్రాంతంలో ఇటుక బట్టీలు ఉండడం వల్ల వాతావరణ కాలుష్యంతో అనేక అనారోగ్యాలకు గురవుతున్నామని, సమస్యకు పరిష్కారం చూపాలని వినతిపత్రం అందజేశారు. జలుమూరు మండలం సవిరిగాంకు చెందిన పొన్నాన రామారావు తనకు సంబంధించిన భూమికి 1బి, పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించాలని కోరారు. పొందూరు మండలం వి.ఆర్ గూడెంకు చెందిన గిరిజనుడు పెయ్యల పోతయ్య జగనన్న ఇల్లు మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు. భావనపాడు పోర్టు నిర్మాణంలో ఎకరా భూమికి పరిహారం అందించారని, మిగిలిన 37 సెంట్లకు నష్టపరిహారం ఇప్పించాలని సంతబొమ్మాళి మండలం మూలపేటకు చెందిన ఎస్.అప్పలస్వామి కోరారు. జి.సిగడాం మండలం సంత ఉరిటి గ్రామానికి చెందిన వికలాంగురాలు రూప షటిల్ టోర్నమెంటులో అంతర్జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపికైందని, ఆమెకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలని పొందూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు కోరారు. శాప్ ద్వారా సాయం అందించడానికి కలెక్టర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో మెప్మా పీడీ కిరణ్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, డిఎస్‌ఒ వెంకటరమణ, డిపిఒ రవికుమార్, సమగ్ర శిక్ష ఎపిసి రోణంకి జయప్రకాష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాడు ముద్దులు.. నేడు పిడిగుద్దులు (6లో) భార్య, అత్తపై అల్లుడు దాడి

సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్

మాట్లాడుతున్న గొండు శంకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సర్పంచ్‌ల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తోందని, రాజ్యాంగం స్థానిక సంస్థలకు కల్పించిన హక్కులను కాలరాస్తే సహించేది లేదని సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. సర్పంచ్‌ల విధులు, రాజ్యాంగం కల్పించిన హక్కులపై చర్చా కార్యక్రమాన్ని నగరంలోని ఒక హోటల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల పెత్తనం వల్ల సర్పంచ్‌లు, వార్డు సభ్యుల హక్కులను హరిస్తున్నారని చెప్పారు. పంచాయతీల పరిధిలో సచివాలయాలు పనిచేసేలా విధి విధానాలను అమలు చేయాలన్నారు. గతంలో మాదిరిగా ఉపాధి పనులు, నిధులను పంచాయతీల ఆధీనంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. 1984 నుంచి మైనర్ గ్రామ పంచాయతీలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ విధానాన్ని కొనసాగించాలన్నారు. గ్రామ పంచాయతీలకు, సర్పంచ్‌లకు సంబంధం లేకుండా సమాంతర వ్యవస్థగా సచివాలయాలు పనిచేస్తున్నాయని, దీనివల్ల స్థానిక సంస్థల లక్ష్యానికి తూట్లు పడుతున్నాయన్నారు. సిఎఫ్‌ఎంఎస్ అకౌంట్ల నుంచి ప్రభుత్వం నిధులు లాగేసుకోవడంతో పంచాయతీల్లో సాధారణ పనులూ చేపట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌ల ఆత్మ గౌరవాన్ని, కాలరాసే ఈ విధానాన్ని రద్దు చేసి రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు తదితర కార్యక్రమాల్లో సర్పంచ్‌లనే సభాధ్యక్షులుగా ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విపరీతంగా ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు రూ.15 వేలు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలకు రూ.30 వేలు, మున్సిపల్ కౌన్సిలర్లకు రూ.20 వేలు, కార్పొరేటర్లకు రూ.30 వేలు, మున్సిపల్ చైర్మన్‌కు రూ.లక్ష, కార్పొరేషన్ చైర్మన్లకు రూ.2 లక్షలు, జెడ్‌పి చైర్మన్లకు రూ.రెండు లక్షల గౌరవ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో శ్రీకాకుళం, గార మండలాలకు చెందిన పలువురు సర్పంచ్‌లు హాజరయ్యారు.

నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ బాదుడు

- పలుచోట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద టిడిపి ధర్నా
- అధికారులకు వినతిపత్రం అందజేత

ఇచ్ఛాపురం : ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే అశోక్ తదితరులు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, ప్రజల నడ్డి విరిచిందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. సోమవారం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు ఆందోళన చేపట్టారు. తొలుత బస్టాండ్ కూడలి నుంచి ఎర్రన్నాయుడు విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి సబ్ స్టేషన్ వద్ద నిరసన చేపట్టారు. అనంతరం ఎఇ గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కాళ్ల ధర్మారావు, ఢిల్లీ యాదవ్, ఎన్.జాని, డి.ఢిల్లీరావు, సహదేవరెడ్డి, కె.జయదేవ్, పద్మనాభం, కామేశ్వరరావు, లీలారాణి, దిలీప్‌కుమార్, తవిటయ్య, కొండ శంకర్‌రెడ్డి, జానకిరావు, సంతోష్, జగదీష్, డి.విశ్వనాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలాస: పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డుపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అనంతరం విద్యుత్‌శాఖ అధికారికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వజ్జ బాబురావు, పి.విఠల్‌రావు, జి.సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, నాగరాజు, నవీన్, కె.సురేష్, డొక్కరి శంకర్, చక్రధర్, మల్లా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో దొడ్డి దారిన విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాన్ని మోపుతున్నారని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఆరోపించారు. నగరంలోని సూర్యమహల్ కూడలి నుంచి ఇపిడిసిఎల్ సర్కిల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, రూరల్ మండల అధ్యక్షులు సీర రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, ఉపాధ్యక్షులు పి.ఎం.జె.బాబు, చిట్టి మోహన్, సోషల్ మీడియా కన్వీనర్ జామి భీమశంకర్, కార్యనిర్వాహక కార్యదర్శి అరవల రవీంద్ర, జిల్లా ఐటిడిపి కో-ఆర్డినేటర్ ప్రధాన విజయం, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కలగ జగదీష్, నగర బిసి అధ్యక్షులు ఉంగటి రమణ పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని రాజపురం గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి నిరసన తెలిపారు. ఎఇ నేతాజీకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు మణిచంద్ర ప్రకాష్, సీపాన రమణ, బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, బి.విజయకృష్ణ, సంతోష్ పట్నాయక్, బాసుదేవ్ ప్రధాన్, కె.వాసు, పి.సంతోష్, కె.లక్ష్మి, బి.అబ్బాయి, కడియాల వెంకటరావు, బి.సురేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: టిడిపి నాయకులు మెయిన్ రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసనలో దవళ అప్పలనాయుడు లాంతరు పట్టుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మొదలవసర రమేష్, తమ్మినేని విద్యాసాగర్, నూక రాజు, సనపల ఢిల్లేశ్వరరావు, సర్పంచ్‌లు బొడ్డేపల్లి గౌరీపతి, గుజ్జల లక్ష్మణరావు, అన్నెపు భాస్కరరావు, హనుమంతు బాలకృష్ణ, వెంకటేష్, గురుగుబెల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలోని రాపాక కూడలి వద్ద ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో చిగిలిపల్లి రామ్మోహనరావు, కూన వెంకటసత్యనారాయణ, అన్నెపు రాము, బలగ శంకరభాస్కరరావు, సువ్వారి మధు, ముగట తవిటినాయుడు, జాడ శ్రీనివాసరావు, జగన్నాథం, ఎ.శ్రీనివాసరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బూర్జ : విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ కొల్లివలస కూడలి నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎఇ అప్పన్నకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వావిలపల్లి సీతారాంబాబునాయుడు, లంక జగన్నాథంనాయుడు, కడగల కృష్ణ, తడ్డలి సర్పంచ్ గణపతిరావు, కె.రాజు, ఎస్.ఆనందరావు పాల్గొన్నారు.

కొత్తూరు : విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యాన టిడిపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెఇకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో లోతుగెడ్డ భగవాన్‌దాస్ నాయుడు, మాతల గాంధీ, పి.మోహనరావు, పి.అమర్, కోటి, తిరుపతిరావు, ఎం.కృష్ణ, పాల్గొన్నారు.

శ్రీకాకుళం : ధర్నా చేస్తున్న గుండ లక్ష్మీదేవి, నాయకులు

పలాస: ధర్నా చేస్తున్న గౌతు శిరీష, టిడిపి నాయకులు

పోలాకి: పల్లిపేట సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు నిరసన తెలిపారు. ఎఇకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.వెంకట అప్పలనాయుడు, భైరి భాస్కరరావు, చిట్టి సింహాచలం, రాంబాబు, హరికృష్ణ, కృష్ణారావు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం విద్యుత్‌శాఖ అధికారికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు కామేష్‌రెడ్డి, మాదిన ప్రదీప్, టివి.రమణ, బి.హరిబాబు, ఎంఎం పట్నాయక్, పూనా రవికుమార్, మద్దిల ఆనంద్ పాల్గొన్నారు.

టెక్కలి: రావివలస విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో మట్ట పురుషోత్తం, దమయంతి, ఎం.రాము, హెచ్.రామకృష్ణ, చాపర గణపతి, పి.షణ్ముఖరావు, కె.లవకుమార్, రెయ్యి ప్రతీష్ చంద్, దల్లి ప్రసాద్‌రెడ్డి, మధు, కోళ్ల కామేష్, చంద్రరావు, జీరు వెంకటరెడ్డి, సునీల్, మణి, తదితరులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: స్థానిక సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, పరమేష్‌రెడ్డి, రుక్మాంగధరరావు, చక్రి, శ్రీధర్, గణపతిరావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద టిడిపి నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో జీరు భీమారావు, అప్పన్న, చల్ల జగ్గారావు, కర్రి విష్ణుమూర్తి, చిదపాన ధర్మార్జునరెడ్డి, చంద్రరావు పాల్గొన్నారు.

నందిగాం: విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు ధర్నాచేపట్టారు. కార్యక్రమంలో నాయకులు అజయ్‌కుమార్, ఎం.బాలకృష్ణ, చంద్రశేఖరరావు, మహేష్, కె.ప్రసాదరావు, ఎం.సింహాచలం, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

108లో చికిత్స అందిస్తున్న సిబ్బంది

పరీక్ష రాస్తుండగా విద్యార్థినికి అస్వస్థత

ప్రజాశక్తి - బూర్జ

మండలంలోని ఒవిపేట జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి పరీక్ష రాస్తుండగా విద్యార్థిని ఎస్.హర్షశ్రీ అస్వస్థతకు గురైంది. సోమవారం జరిగిన లెక్కల పరీక్ష సమయంలో గుండెలో మంట ఎక్కువగా ఉందని ఇన్విజిలేటర్‌కు చెప్పడంతో ఆయన హెచ్‌ఎం కృష్ణవేణి దృష్టికి తీసుకెళ్లారు. పరీక్షా కేంద్రం వద్ద ఉన్న వైద్య సిబ్బంది 108కు ఫోన్ చేయగా, హెచ్‌ఎం డిఎంహెచ్‌ఒ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె గుత్తావల్లి పిహెచ్‌సి వైద్యాధికారి రోజాను పరీక్షా కేంద్రానికి పంపించారు. అప్పటికే అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది విద్యార్థినికి ప్రథమ చికిత్స చేశారు. వైద్య సిబ్బంది చికిత్స అనంతరం కోలుకున్న విద్యార్థిని2 పరీక్ష రాశారు.

పత్రికా ప్రకటన

నా క్లయింట్ పిలక భాస్కర్ రావు S/o లేట్ పిలక లక్ష్మయ్యా. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం, మండపల్లి పోస్ట్, మునిభద్ర గ్రామం, చిరునామా.తేదీన P2381602 (28-11-2016 Govt issues date) నెంబర్ గల పాస్ పోర్ట్ ను తేదీ 01-04-2023న 11:30 సమయం లో జెరాక్స్ కొరకు తన ప్యాంట్ వెనుక జేబులో పెట్టి తన గ్రామం మునిభద్ర నుండి ఇచ్ఛాపురం వైపు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా మార్గం మధ్యలో పోగొట్టుకున్నాడు. రూరల్ పోలీస్ స్టేషన్ కు పిర్యాదు చేయడం జరిగింది. ఈ పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికితే ఈ క్రింది నంబర్ కి ఫోన్ చేయడం గానీ రూరల్ పోలిస్ స్టేషన్ గానీ ఇవ్వవలసినదిగా కోరుకుంటున్నాం.

7997537665

IN THE HON'BLE COURT OF JUNIOR CIVIL JUDGE AT NARASANNAPETA O.S. 12/2021

Between :-
Canara Bank, Narasannapeta, Reptd by its Branch Manager. --Plaintiff
And :-
Talabhattula Satish --Defendant
To,
Talabhattula Satish S/oRaghavarao, Kirana & General Store Business, R/at Kapu Street, Madapam Village, Narasannapeta Mandal, Srikakulam District.

Please take notice of that the above named plaintiff filed the above suit against you for realization of suit amount of Rs75,043-70Paisa together with subsequent interest @8.95%p.a with monthly rests and suit costs and the same suit stands posted to **02-05-2023** for your appearance in the said Hon'ble court at **10-30 A.M.** If you fail to attend on the above date before the said Hon'ble court in person or through an advocate and file your objections the matter will be heard and decided in your absence.

(By Court Order)

SREEPADA RAMAKRISHNA
Advocate for the Plaintiff,
Narasannapeta,
Cell:9440106337

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

ఎస్‌పి స్పందనకు 42 వినతులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎస్‌పి స్పందనకు 42 వినతులు వచ్చాయి. ఈ వినతులను ఎస్‌పి జి.ఆర్.రాధిక స్వయంగా స్వీకరించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఫిర్యాదారులతో ముఖాముఖి మాట్లాడారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. తక్షణమే సంబంధిత అధికారులకు ఫిర్యాదుదారుల వివరాలు, వారి సమస్యలను తెలియపరిచారు. తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించాలన్నారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు జిల్లా కార్యాలయానికి ఎప్పటికప్పుడు అందజేయాలని ఆదేశించారు. ఆస్తి తగాదాలపై 9, పౌర సంబంధాలకు (సివిల్) రెండు, మోసపూరితమైన 4, కుటుంబ తగదాలవి మూడు, అదృశ్యం ఒకటి, పాత అర్జీలు 9, ఇతర ఫిర్యాదులు 14 వచ్చాయన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి టి.పి.విఠలేశ్వరరావు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కమిటీలు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మండలాలు వారీగా రైతు కుల సంఘ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు కన్వీనర్ జన్నేళ ప్రసాదరావు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎల్లమ్మ గుడి వద్ద మున్సిపాలిటీకి చెందిన రైతు కుల సంఘ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 11న మండల కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని,రైతులు హాజరు కావాలని కోరారు. బాహుదా ఛానల్ మరమ్మతులు, విత్తనాలు, ఎరువుల సరఫరాలో లోపాలపై చర్యలు తీసుకునేందుకు కమిటీలతో సమిష్టి పోరాటం రాజకీయాలకు అతీతంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆసీ చిరంజీవులు రెడ్డీ, తిప్పన కుర్మారెడ్డి, డి.పాపారావు, దొరబాబురెడ్డి, దక్కత విశ్వనాథ్‌రెడ్డి, చాట్ల లోహిదాస్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఒ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న రాహుల్‌కుమార్ రెడ్డి

ప్రజల భాగస్వామ్యం అవసరం

టెక్కలి: ప్రజల భాగస్వామ్యం అవసరమని సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో రూ.2 లక్షలు విలువైన ఆర్‌ఒ ప్లాంట్‌ను సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక, మౌలిక పరమైన సదుపాయాల కల్పనకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాజీ కేంద్ర సహాయ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ స్థానికంగా వర్తక, వాణిజ్య సంఘాలు సామాజిక బాధ్యతగా గుర్తించి, ప్రజా అవసరాల్లో తమ వంతు కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి ఆట్ల సరోజనమ్మ, యూనియన్ బ్యాంక్ రీజనల్ బ్యాంక్ అధికారి శివవరప్రసాద్, గురునాథరావు, హరిప్రసాద్, బ్రాంచ్ మేనేజర్లు ఝన్సీరాణి, అశోక్‌బాబు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు జగన్ చిరునామా

పొందూరు: మండలంలోని తోలాపిలో వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్ ఆధ్వర్యాన జగనన్నే మా భవిష్యత్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంసి ఛైర్మన్ బాడాన సునీల్‌కుమార్, సర్పంచ్ ప్రతినిధి పప్పల రాధాకృష్ణ పాల్గొన్నారు.

లావేరు : మండలంలోని అప్పాపురంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యాక్రమంలో వైసిపి నాయకులు లుకలాపు అప్పలనాయుడు, జగ్గరోతు సత్యనారాయణ, జి.రామినాయుడు, ఎస్.నాగరాజులు ఇంటింటికీ స్టిక్కర్లను అంటించారు.

నందిగాం: మండలంలోని లఖిదాసుపురంలో సర్పంచ్ బొంగి మోహనరావు ఆధ్వర్యంలో 'మా భవిష్యత్ నువ్వే జగన్' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్, ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కె.బాలకృష్ణారావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు మాదిన శ్రీదేవమ్మ, గోపాలకృష్ణ, ఎంపిటిసిలు ఎన్.పాపారావు, ధనరాజ్, కూర్మారావు, గున్నయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కవిటి: వైసిపి ప్రభుత్వం సంక్షేమ పాలనకు మారుపేరుగా నిలిచిందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. డి.గొనపపుట్టుగ గ్రామంలో సోమవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ విధివిధానాలు, అమలు చేస్తున్న పథకాలు వివరించారు. లబ్ధిదారుల అనుమతితో వారి వారి ఇంటికి స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఎమ్మెల్సీ రామారావును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కడియాల ప్రకాష్, సర్పంచ్ బెందాళం కిరణ్‌కుమారి, కార్పొరేషన్ ఛైర్మన్ కృష్ణా రౌలో, ఎంపిటిసి చందాన పూర్ణచంద్రుడు, నాయకులు బెందాళం జయప్రకాష్, పండి దేవేంద్రమూర్తి, బదకల భాస్కరరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: జగన్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యమవుతాయని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండపల్లిలో జరుగుతున్న జగనన్నే మా భవిష్యత్‌లో ఇంటింటికీ వెళ్లారు. స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో సీడాప్ ఎపి ఛైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, లోకేశ్వరరావు, సుగుణ, బి.పుష్ప, పిట్టా శేషమ్మ, కె.మోహన్‌రావు, బి.మోహన్‌దాస్, పురుషోత్తంరెడ్డి, నూకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: మండలంలోని ఉప్పలం పంచాయతీలో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం చేపట్టారు. వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ సిసింద్రీ ఆధ్వర్యంలో వాలంటీర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ స్టికర్లను అంటించారు. కార్యక్రమంలో బి.శ్రీను, పూజ, విజయ, ఢిల్లేశ్వరి, జీవన్, చందు, సాగర్ పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: మండలంలోని జగన్నాథపురంలో సర్పంచ్ జోగి రాములమ్మ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ నిర్వహించారు. కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు లండ రామారావు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండలంలోని గరుడభద్ర పంచాయతీలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి టి.శాంతారావు, జి.ఈశ్వరరావు, వి.కరుణాకర్, వై.ఆనందరావు, ఎ.దానేశు, వై.ధర్మారావు, సిహెచ్ పాపారావు, రాజేష్, నగేష్, పి.భీమారావు, వై.జోగారావు, ఎస్.జానకిరాం, ఎస్.ఆదినారాయణ, విజయలక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

టెక్కలి: మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజల సంక్షేమం సిఎం జగన్ వల్లే సాధ్యమని నర్సింగపల్లి సర్పంచ్ రౌతు జయమోహన్ అన్నారు. జగనన్నే మా భవిష్యత్‌లో భాగంగా సోమవారం నర్సింగపల్లి, కిట్టాలపాడు గ్రామాల్లో కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి రౌతు బృందావతి, ఉపసర్పంచ్ మెండ భాస్కరరావు, పోలాకి వీరవసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : మండలంలోని తొగరాంలో ఎంపిపి తమ్మినేని శారద జగనన్న మా భవిష్యత్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ్మూర్తి, కన్వీనర్ తమ్మినేని రమణమ్మ, తమ్మినేని వేణుగోపాలరావు, రాజారావు పాల్గొన్నారు.

నందిగాం : ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

కవిటి : పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్సీ రామారావు

ఆమదాలవలస : పోస్టర్‌ను అందజేస్తున్న ఎంపిపి శారద

సంతబొమ్మాళి : ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న సర్పంచ్ రాములమ్మ

టెక్కలి : ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ జయమోహన్

పొందూరు : ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

విద్యా కానుకల కిట్ల భద్రతకు చర్యలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న బాల బాలికలకు అందిస్తున్న నాలుగో విడత జగనన్న విద్యా కానుక కిట్ల భద్రత, పంపిణీ, నిర్వహణపై జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని విద్యాశాఖ సంయుక్త సంచాలకులు, ఎస్ఎస్ఎ పరీక్షల జిల్లా పరిశీలకులు విజయభాస్కర్ తెలిపారు. మండల వనరుల కేంద్రం సమావేశ మందిరంలో మండల విద్యా సంక్షేమ అధికారి కూర్మారావు అధ్యక్షతన సోమవారం సర్వశిక్షా అభియాన్ సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా డిఇఒ పగడాలమ్మ మాట్లాడుతూ విద్యా కానుక కిట్లను జూన్ 12న ఆర్‌టిసి బస్సుల ద్వారా స్కూళ్లకు పంపించి అక్కడ విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. అనంతరం విద్యా కానుక కిట్లను భద్రపర్చుకునేందుకు పట్టణంలోని జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను పరిశీలించారు. మోనిటరింగ్ అధికారి హరికృష్ణ, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ రమణ పాల్గొన్నారు.

పొందూరు: జగనన్న విద్యాకానుక పథకం-4 కిట్లను సకాలంలో విద్యార్థులకు పంపిణీ చేయాలంటూ అధికారులకు విద్యాశాఖ సంయుక్త సంచాలకులు, ఎస్ఎస్ఎ పరీక్షల జిల్లా పరిశీలకులు బి.విజయ్‌భాస్కర్ ఆదేశించారు.

ఆమదాలవలస : మాట్లాడుతున్న విజయభాస్కర్

పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జెవికె-4పై సమీక్షించారు. మే 31 నాటికి మండల స్టాక్ పాయింట్‌కు కిట్లు చేరుకుంటాయని, అక్కడే మొత్తం కిట్లను లెక్కించి అందజేయాలని అన్నారు. కిట్లు నాణ్యతను పరిశీలించే బాధ్యత ఎపిఎం, మండల ఇంజినీరింగ్ అధికారిదేనని అన్నారు. కార్యక్రమంలో డిఇఒ పగడాలమ్మ, ఎంఇఒ పి.వి.రామరాజు, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు పద్మావతి పాల్గొన్నారు.

జి.సిగడాం : జి.సిగడాంలో జగనన్న విద్యా కానుకను భద్రపరిచే కేంద్రాన్ని రాష్ట్ర పరిశీలకులు విజయభాస్కర్ పరిశీలించారు. ఈయన వెంట డిఇఒ గార పగడాలమ్మ, ఎంఇఒ చింతాడ రవికుమార్, ఎపిఎం రెడ్డి రామకృష్ణ నాయుడు ఉన్నారు.

'ఉపాధి' పనులు ప్రారంభం

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని జె.ఆర్.పురం పంచాయతీ అయ్యప్ప చెరువులో సోమవారం ఉపాధి హామీ పనులను సర్పంచ్ భవిరి రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పనుల ద్వారా వ్యవసాయ భూములకు చిన్న చిన్న కాలు వలు తవ్వడం, వ్యవసాయ భూములకు దారి ఏర్పాటు చేయడం, చెరువులను లోతు చేయడం, చెరువు గట్లు ఎత్తు పెంచడం వంటి పనులు చేపడుతున్నామని అన్నారు. అధికారుల సూచనలను, సలహాలను తీసుకుని పనులు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో నెమలిపురి బాలరాజు, గడ్డియ్య, సంతోషి మేట్లు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రమణ

భార్య, అత్తపై అల్లుడు దాడి

ప్రజాశక్తి- పలాస

తనకు కుమారుడు కావాలని భార్య, అత్తపై అల్లుడు దాడి చేసిన ఘటన సూదికొండ కాలనీలో కలకలం రేపింది. ఈ దాడిలో అత్త మద్దిల పద్మావతి కాలు విరిగిపోయింది. భార్య యశోదకు గాయాలయ్యాయి. యశోద కథనం ప్రకారం.. మున్సిపాలిటీలోని జయరామచంద్రపురం గ్రామానికి చెందిన బద్రి నాగార్జున, యశోదకు 2011 ఏడాదిలో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తనకు కుమారుడు కావాలని నిత్యం భార్యను వేధించసాగాడు. ఈ క్రమంలో ఒకసారి ఆపరేషన్ జరిగిన తర్వాత కూడా విశాఖపట్నంలో రీ ఆపరేషన్ చేయించారు. అది వికటించడంతో యశోద అనారోగ్యం పాలైంది. ఈ విషయమై ఆరు నెలల నుంచి వీరి మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. యశోద తల్లి పద్మావతిది నందిగాం మండలం లట్టిగాం. ప్రస్తుతం సూదికొండలో నివాసం ఉంటున్నారు. ఆదివారం రాత్రి 11గంటల సమయంలో నాగార్జున, పి.శేఖర్‌తో పాటు మరో ఇద్దరు యశోదను హతమార్చేందుకు యత్నించారు. దీన్ని ఆమె తల్లి పద్మావతి అడ్డుకోవడంతో ఆమెకు బలంగా గాయాలయ్యాయి. గాయపడిన వారిని పలాస ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. కాలు విరగడంతో కాశీబుగ్గలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పద్మావతి చికిత్స పొందుతోంది. తన ఇద్దరు పిల్లలను నాగార్జున పట్టుకుపోయాడని బాధితురాలు వాపోయింది. కాశీబుగ్గ సిఐ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో బోల్తా : నలుగురికి గాయాలు

ప్రజాశక్తి- టెక్కలి

స్థానిక లచ్చన్నపేట గ్రామం జాతీయ రహదారిపై సోమవారం ఆటో బోల్తా పడిన ఘటనలో నందిగాం మండలం సుభద్రపురానికి చెందిన ముగ్గురు, పాలవలసకు చెందిన ఒకరు గాయపడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి... నందిగాం మండలం సుభద్రాపురానికి చెందిన కె.కాంతమ్మ, డి.సిమ్మయ్య, డి.లక్ష్మి, పాలవలసకు చెందిన సూర్యనారాయణలు ఆటోలో పాతపట్నంలోని అమ్మవారి ఆలయానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో లచ్చన్నపేట వద్దకు వచ్చేసరికి ఆటో ఒక్కసారిగా బోల్తా పడడంతో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అగ్నిప్రమాదంలో కాలిపోయిన గృహోపకరణాలు

గృహోపకరణాలు దగ్ధం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలోని తెలుకుంచి గ్రామంలోని రేకుల ఇంట్లో సోమవారం సంభవించిన అగ్నిప్రమాదంలో గృహోపకరణాలు, నగదు దగ్ధమయ్యాయి. సుమారు రూ.6 లక్షలు ఆస్తినష్టం సంభవించింది. బాధితుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన మెరుగు పురుషోత్తం, ఢిల్లేశ్వరి రోజూ మాదిరిగా సోమవారం ఉపాధి హామీ పనులకు వెళ్లారు. ఇంట్లో పూజ గదిలో పెట్టిన దీపం ఒత్తును ఎలుక పట్టుకుపోవడంతో గృహపకరణాలపై పడి అవి దగ్ధమయ్యాయి. ఇంటోల నుంచి మంటలు రావడంతో స్థానికులు అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను అదపుచేశారు. ఇంట్లోని గృహోపకరణాలు, నగదు, బంగారంతో పాటు, ఇతర వస్తువులు కాలిబూడిదయ్యాయి. రూ.50 వేల వరకు నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపకశాఖ అధికారి తెలిపారు. సర్పంచ్ పి.రాజశేఖర్‌రెడ్డి, గ్రామస్తులు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

తరుణ్‌కు అభినందనలు

శ్రీకాకుళం అర్బన్ : కామన్ వెల్త్ క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు నగర పరిధిలోని పెద్దపాడుకు చెందిన ముద్దాడ తరుణ్ ఎంపికయ్యారు. జిల్లాలో ఇటువంటి అరుదైన అవకాశాన్ని దక్కించుకున్న వారిలో తరుణ్‌కు చోటు దక్కడంపై పలువురు అభినందనలు తెలిపారు. ఈ పోటీలో సత్తా చాటి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అభినందించిన వారిలో కోచ్ ఇప్పిలి అప్పన్న, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్, శాలిహుండం సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ, అలికాం ఎంపిటిసి నాగేశ్వరరావు ఉన్నారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

ప్రజాశక్తి- జలుమూరు

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సోమవారం కొమనాపల్లి నుండి కత్తిరివానిపేట వరకు రూ.70 లక్షలతో నిర్మించిన సిమెంట్ రహదారిని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఇప్పటివరకు ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని ప్రారంభించి, స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, వైసిపి మండల కన్వీనరు కనుసు సీతారాం, సర్పంచ్ సీతమ్మ, ఎంపిటిసి ప్రతినిధి మెండ కృష్ణారావు, వైసిపి నాయకులు పైడి విఠల్‌రావు, ధర్మాన జగన్మోహన్‌రావు, అల్లాడ పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన ముసలినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నాడు ముద్దులు... నేడు పిడిగుద్దులు

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

ఆమదాలవలస : పోస్టర్‌ను అందజేస్తున్న రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

నాడు పాదయాత్రలో ముద్దులు పెట్టి నేడు ప్రజల వీపులపై పిడుగులు గుద్దుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాక్షసానందం పొందుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. పురపాలక సంఘ పరిధి 19వ వార్డు పాత ఆముదాలవలసలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత టిడిపి ప్రభుత్వానికి... ప్రస్తుత ప్రభుత్వానికి గల తేడాను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ అమ్మఒడి వర్తింపచేస్తానని హామీనిచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కరికే పరిమితం చేసి మాట తప్పి మడమ తిప్పిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. చెత్త పన్ను, ఇంటి పన్ను, విద్యుత్, ఆర్‌టిసి ఛార్జీలు, నిత్యావసర సరుకులు... ఇలా చెప్పుకుంటూ పోతే అన్నింటిపైనా ధరల మోత మోగిస్తూ ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. తన ఇల్లు వెయ్యి అడుగుల పైన ఉన్నదని తన పెన్షన్‌ను నిలిపివేశారని బోర జయమ్మ రవికుమార్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత, మాజీ కౌన్సిలర్ తమ్మినేని విద్యాసాగర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నూకరాజు, వార్డు ఇన్‌ఛార్జి పాగోటి తౌడు, లక్ష్మయ్య, అంబటి పోలినాయుడు, సూర్యనారాయణ, సంపదరావు మురళి, గొల్లపల్లి సింహాద్రి, గోవిందరావు, బలివాడ తిరుపతిరావు పాల్గొన్నారు.

దిమిలిలో...

కొత్తూరు : మండలంలోని దిమిలి పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ఆధ్వర్యాన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలతో ముద్రించిన పోస్టర్‌ను అందజేశారు. అనంతరం రచ్చబండ్ కార్యక్రమం నిర్వహించి సిఎం జగన్ అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరావు, కుద్దిగాం సర్పంచ్ నెల్లి అచ్యుత, హంస సర్పంచ్ ప్రతినిధి వెంకటరావు, నాయకులు నారాయణరావు, శ్రీను పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని జెఎసి ఛైర్మన్ కె.శ్రీరాములు కోరారు. ఈ మేరకు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట మలి దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా నల్ల మాస్క్‌లు ధరించి సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకాలంలో జీతాలు చెల్లించాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జెఎసి అసోసియేట్ ఛైర్మన్ పి.లక్ష్మణరావు, జనరల్ సెక్రెటరీ ఎస్.వి.రమణ, వైస్ ఛైర్మన్ జె.రామారావు,

నిరసన తెలుపుతున్న నాయకులు

రెవెన్యూ ఉద్యోగుల సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వేణుగోపాలరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, జిల్లా సెక్రెటరీ బి.వి.వి.ఎన్.రాజు, సచివాలయం ఉద్యోగుల రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎస్.గోవిందరావు, జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, విశ్రాంత రెవెన్యూ ఉద్యోగ సంఘ నాయకులు ఎం.కాళీప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

సోంపేట : మండలంలోని మామిడిపల్లి పంచాయతీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం నాయకుడు జె.సింహాచలం, పి.కృష్ణమూర్తి, రైతు సంఘం నాయకులు జి.మన్మ ధనరావు, పి.ముకుందరావు, టి.బీమారావు, టి.రామారావు కోరారు. సోమవారం సచివాలయ గ్రీవెన్స్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలో రెండు సచివాలయాలు ఉన్నప్పటికీ శాశ్వత పంచాయతీ

ఫిర్యాదు చేస్తున్న సిపిఎం, రైతుసంఘం నాయకులు

కార్యదర్శి లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగడమే తప్పితే, సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కోరారు. ఎస్‌సి కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని, బావిలో పూడికలు తీయించాలని కోరారు. చిన్న మామిడిపల్లికి రోడ్డు వేయాలని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో సిపిఎం నాయకులు జి.పురుషోత్తం, జి.మన్మథరావు, జి.సూర్యనారాయణ, టి.రామారావు, జి.రామారావు, జి.కామరాజు, పి.వేణు, భీమారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న వికలాంగులు

వికలాంగుల ధర్నా

టెక్కలి: వికలాంగ పింఛను పెంచాలని కోరుతూ వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల వేణుగోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.3వేల పింఛన్ ప్రస్తుత ఖర్చులకు సరిపోవడం లేదని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల పింఛను సహాయం రూ.6వేలకు పెంచాలని కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, పి.మోహనరావు, పువ్వల చంద్రశేఖర్, నూకమ్మ, జగన్నాథరావు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

లావేరు : సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గురుగుబిల్లి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇజ్జాడ శ్రీనివాసరావు ఆధ్వర్యాన ఎచ్చెర్ల అసెంబ్లీ కన్వీనర్ నడుకుదిటి ఈశ్వరరావు సోమవారం దళితులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పి.వి.రత్నం, విజయనగరం పార్లమెంటరీ ఎస్‌సి మోర్చా అధ్యక్షులు తొంపల అప్పలరాజు, పతివాడ అప్పలనాయుడు, గురాల రఘునాథ్, మీసాల దేవుడమ్మ, ఇ.ఆదియ్య పాల్గొన్నారు.

దుస్తులను అందజేస్తున్న ఈశ్వరరావు

కృష్ణమూర్తిని సత్కరిస్తున్న ప్రతాప్

'తెప్పల'కు శ్రీశ్రీ కళావేదిక పురస్కారం

ప్రజాశక్తి- పలాస

అంతర్జాతీయంగా ఐఎస్ఒ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళా వేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో తిరుపతి మహతి కళా క్షేత్రంలో ఆది, సోమవారాల్లో 48 గంటల పాటు నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో తెప్పల కృష్ణమూర్తి పాల్గొన్నారు. సభ్యత.. సంస్కారం అనే అంశంపై ఆయన కవితా గానం చేసి, ప్రశంసలు పొందారు. కళా వేదిక ఛైర్మన్ కె.ప్రతాప్, తదితరులు కృష్ణమూర్తిని ఘనంగా సత్కరించి, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందించారు. కార్యక్రమంలో కె.విశ్వనాథం, కవులు, అభిమానులు పాల్గొన్నారు.

'నెయ్యల'ను ఎస్‌టిల్లో చేర్చాలి

శ్రీకాకుళం అర్బన్ : నెయ్యలను ఎస్‌టి జాబితాలో చేర్చాలని నెయ్యల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ పాండ్రంకి మురళీకృష్ణ ప్రభుత్వానికి కోరారు. నగరంలోని ప్రయివేటు హోటల్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. మత్స్యకారుల జీవన విధానంలో భాగంగా మైదాన ప్రాంతంలో చేపల వేట సాగిస్తూ జీవనం సాగిస్తున్న నెయ్యలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రయోజనాలు కల్పించాలన్నారు. ఇందులో భాగంగా పోలాకి మండల కేంద్రంలో ఈ నెల 12న ఉత్తరాంధ్ర నెయ్యల సంఘాల ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. సింగిడి సూరిబాబు, సింగిడి వాసు, డి.గురునాథ్ పాల్గొన్నారు.

రీ సర్వే వేగవంతం

ప్రజాశక్తి- జి.సిగడాం

భూ రీ సర్వేను వేగవంతం చేయాలని తహశీల్దార్ పప్పల వేణుగోపాలరావు సర్వేయర్లను ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్లతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సర్వే చేస్తున్న సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే సమయంలో తప్పనిసరిగా సంబంధిత రైతు భూమిపై ఉండి హక్కులను చూపించాలన్నారు. మండలంలోని కప్పరాం, జగన్నాథపురం, నాయుడువలస, ఆనందపురం, నర్సిహంపురం గ్రామాల్లో సర్వే పూర్తి చేసి పట్టాలను పంపిణీ చేశామని తెలిపారు. ఎందువ, జడ, మధుపాం,

మాట్లాడుతున్న తహశీల్దార్ వేణుగోపాలరావు

ముషినివలస, పాలఖండ్యాం, ఆబోతుపేట, గేదెలపేట, వెంకయ్యపేట, చంద్రయ్యపేట, గంగువారి జి.సిగడాం, వెలగాడ, గంగన్నదొరపాలెం, టంకాల దిగ్గువలనే గ్రామాల్లో భూ సర్వే శరవేగంతో చేపడుతున్నామని అన్నారు. ఈ భూ సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో భూ సర్వే విభాగం డిటి బి.హనుమంతురావు, డిప్యూటీ తహశీల్దార్ ఎన్.ఎన్.నిర్మల, సర్వేయర్లు కృష్ణారావు, మొయ్యి ఈశ్వరరావు, ఆర్ఎస్ఐ రామచంద్రరావు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రుణాలను సకాలంలో చెల్లించాలి

ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్

ప్రజాశక్తి- రణస్థలం

బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించి బ్యాంకుల అభివృద్ధికి ఖాతాదారులు సహాయ, సహకారాలు అందించాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని పాతర్లపల్లిలో యూనియన్ బ్యాంకు నూతన భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరానికి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించి బ్యాంకు అధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి లంకలపల్లి ప్రసాద్, జెడ్‌పిటిసి టొంపల సీతారాం, జెసిఎస్ ఇన్‌ఛార్జి చిల్ల వెంకటరెడ్డి, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, బ్యాంకు అధికారులు కె.ఎస్.డి.శివ, వరప్రసాద్, గురునాథరావు, మేనేజర్ శరత్‌చంద్ర పాల్గొన్నారు.

పోస్టర్‌ను అందిస్తున్న రామ్మోహనరావు

నరసాపురంలో 'జనం కోసం జనసేన'

పొందూరు: మండలంలోని నరసాపురంలో ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు ఆధ్వర్యాన ఆదివారం రాత్రి 'జనం కోసం జనసేన' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జనసేన పార్టీ సిద్ధాంతాలు, కౌలు రైతులకు అందిస్తున్న సాయాన్ని ప్రజలకు వివరించి పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు యలకల రమణ, బుడుమూరు లక్ష్మణ్, పిన్నింటి సురేష్, రమణ, గొర్లె వసంత్‌కుమార్, జరజాపు గణేష్, పొన్నాడ బాలు, లొట్టి సూరిబాబు, చైతన్య, రాంబాబు, సాగర్, సింహాద్రి, శేఖర్ పాల్గొన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న అప్పలనాయుడు

అప్పలనాయుడు పరామర్శ

లావేరు : మండలంలోని మురపాకకు చెందిన వైసిపి నాయకులు తేనెల మంగయ్యా మాస్టారు అనారోగ్యానికి గురై విశాఖపట్నంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వైసిపి సీనియర్ నాయకులు లుకాలపు అప్పలనాయుడు సోమవారం విశాఖ వెళ్లి పరామర్శించారు. వైద్యులు బొత్స సందీప్‌తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఈయన వెంట బాలి శ్రీనివాసనాయుడు, గొర్లె రామినాయుడు, ఎస్.నాగరాజు, చిన్నయ్యపేట సర్పంచ్ కలిశెట్టి భాస్కరరావు, గురునాయుడు ఉన్నారు.

మజ్జిగ పంపిణీ

శ్రీకాకుళం అర్బన్ : వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జీల్ ఫౌండేషన్, న్యూబ్లడ్ బ్యాంకు సంయుక్తంగా పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద, నగరంలోని పలు కూడళ్లల్లో సోమవారం మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెసిఐ గ్రీన్ సిటీ మణిశర్మ, న్యూ బ్లడ్ బ్యాంకు మేనేజర్ డాక్టర్ టి.మణికంఠ పాల్గొన్నారు. అలాగే సత్యసాయి సంస్థల ఆధ్వర్యాన నగరంలోని న్యూకాలనీలో ఉన్న సాయి మందిరం వద్ద మజ్జిగను పంపిణీ చేపట్టారు.

మాది చేతల ప్రభుత్వం

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- బూర్జ

గత ప్రభుత్వం లాగా గృహం నిర్మాణంలో ఒక్క రూపాయి లబ్ధిదారుని ఖాతాలో జమ చేసి గృహ మంజరైందని మాటలు చెప్పే ప్రభుత్వం వైసిపిది కాదని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని పాలవలస పంచాయతీ పి.రామన్నపేటలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గత

బూర్జ : మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

ప్రభుత్వంలో నిర్మించి ఇల్లుకు బిల్లులు చెల్లించలేదని పలువురు స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించి హౌసింగ్ ఎఇ బి.వి.రమణమూర్తి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులందరికీ ఇళ్లు, సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కె.దీప, జెడ్‌పిటిసి బెజ్జిపురపు రామారావు, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందరావు, డిసిఎంఎస్ మెంబరు జల్లు బలరాంనాయుడు, మామిడివలస ఎంపిటిసి జి.రాంబాబు, తహశీల్దార్ రమణారావు ఎంపిడిఒ రవీంద్రబాబు, ఎపిఒ రాజ్‌కుమార్, ఎపిఎం రాజాబాబు, ఎఒ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

రణస్థలం : మండలంలోని కొండములగాం పంచాయతీలో యాగాటిపాలెం, కాకిపాలెం, లోచెర్లపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు

రణస్థలం : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

చేస్తున్న పథకాలతో ముద్రించిన పోస్టర్లను అందించారు. అనంతరం వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జెడ్‌పిటిసి టొంపల సీతారాం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పైడి శ్రీనివాసరావు, ఎంపిడిఒ ధనుంజయరావు, విద్యుత్‌శాఖ ఎఇ శ్రీనివాసరావు, ఎఒ విజయ్‌భాస్కరరావు, ఎపిఒ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిఒ ఝాన్సీ పాల్గొన్నారు.

హోమియో వైద్యానికి ఆదరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

హోమియో వైద్య విధానానికి ఆద్యుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ శామ్యూల్ హానిమాన్ 268వ జయంతి ప్రభుత్వ హోమియో వైద్యశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా హోమియో వైద్యులు ఉత్తమ్‌రాజ్ రాణా హానిమాన్ చిత్రపటానికి పూలమాల

చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న వైద్యులు

వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 38 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ పి.జగదీష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హానిమన్ పుట్టినప్పటి నుంచీ జీవితమంతా పోరాటంలా సాగిందన్నారు. వైద్యం సున్నితంగా, నిరపాయకరంగా ఉండాలని, వ్యాధులను సమూలంగా, శాశ్వతంగా నివారించగలిగేలా ఉండాలని ఆకాంక్షించారన్నారు. కార్యక్రమం కాంపౌడర్ కె.వి.రమణ, జాడ చంద్రశేఖరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

కవిటి: హోమియో వైద్యానికి ఆదరణ లభిస్తోందని, ప్రపంచ వ్యాప్తంగా దేశంలో అత్యధిక మంది హోమియో మందులు వాడుతున్నారని ఎంపిపి నిమ్మన దాసు, వైస్

కవిటి : విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పిస్తున్న దాసు, నేతాజీ

ఎంపిపి పూడి నేతాజీ అన్నారు. క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానెమన్ 268వ జయంతి వేడుకలు సోమవారం జగతి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పూడి వరప్రసాద్ ఆధ్వర్యంలో హానెమన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అల్లోపతిలో నయంకాని వ్యాధులకు హోమియో వైద్యంతో నయం అవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో హోమియో వైద్యుడు దుర్గాప్రసాద్ పట్నాయక్, భావన చంద్రశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ఆమదాలవలస : గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అర్బన్ హెల్త్ సెంటర్ ఫార్మసిస్టు చింతాడ వరుణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని మోణింగివారి వీధిలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. హెల్త్ సెంటర్ పరిధిలోని ఆరు సచివాలయాల పరిధిలో ఉన్న 60 మంది గర్భిణులకు బిపి, హిమోగ్లోబిన్, షుగర్, యూరిన్ ఆల్బుమిన్, హెచ్‌బిఎస్ ఎజి, పచ్చకామెర్ల వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం నెల రోజులకు సరిపడా మందులను పంపిణీ చేశారు. అలాగే హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న గర్భిణులకు సెలైన్ ద్వారా ఐరన్ సుక్రోస్ ఇంజిక్షన్లను ఎక్కించారు. అనంతరం మెట్టక్కివలస

గర్భిణులకు రక్తపరీక్షలు చేస్తున్న వైద్యులు

భగవాన్ సత్యసాయి సేవా సమితి సభ్యులు గర్భిణులకు మధ్యాహ్న భోజనం అందించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు డాక్టర్ పి.తాతయ్యలు, ప్రహ్లాదరావు, బి.విశ్వనాథం, స్టాఫ్‌నర్సులు ఫాల్గుణరావు, జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ ఉపేంద్ర, డేటా ఎంట్రీ ఆపరేటర్ హేమంత్, ఎల్.జి.ఎస్.రాజారమేష్ పాల్గొన్నారు.

బీమా సాయాన్ని అందజేస్తున్న లక్ష్మణమూర్తి, తదితరులు

బీమాతో బాధితులకు భరోసా

ప్రజాశక్తి- కవిటి

ఆపద సమయంలో బాధితులకు వైఎస్ఆర్ బీమాతో భరోసా లభిస్తుందని అగ్నికుల క్షత్రియ సంఘం నాయుడు పొల్లాయి లక్ష్మణమూర్తి అన్నారు. కవిటి గ్రామానికి చెందిన పొల్లాయి ప్రకాష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మరణించాడు. దీంతో భార్య నీలవేణికి సోమవారం సాయంత్రం జగనన్న బీమా తక్షణ సాయం కింద రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో పి.సింహాచలం, పి.ఆనంద్, డి.పురుషోత్తం, పి.పాపారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ హరిప్రసాద్, వాలంటీర్ ఎల్.నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం సందర్శన

కంచిలి: మండలంలోని ఎంఎస్.పల్లి సచివాలయాన్ని ఎంపిడిఒ చల్లా శ్రీనివాసరెడ్డి సోమవారం సందర్శించారు. కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలందించాలని సూచించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని, ఫిర్యాదులకు అవకాశం లేకుండా పనిచేయాలన్నారు.సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అవకతవకలపై దర్యాప్తు

మెళియాపుట్టి: మండలంలోని కోసమాల పిఎసిఎస్‌పై సోమవారం దర్యాప్తు జరిగింది. వసుంధర గ్రామానికి చెందిన బొచ్చు లక్ష్మణరావు సొసైటీలో పలు అవకతవకలు జరిగాయి అంటూ సిఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టెక్కలికి చెందిన డిఆర్‌ఒ కార్యాలయ ఆడిటర్ శంకరరావు సోమవారం దర్యాప్తు జరిపారు. దర్యాప్తు నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బొచ్చు లక్ష్మణరావు, ఎస్.వెంకటరావు, ఎస్.గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలో దర్యాప్తు చేస్తున్న శంకరరావు

పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలిస్తున్న అనురాధ

పిహెచ్‌సి తనిఖీ

ప్రజాశక్తి- పోలాకి

ప్రధానమంత్రి మాతత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ అనురాధ సోమవారం సందర్శించారు. గర్భిణుల నమోదు, బిపి, వైద్యాధికారుల తనిఖీలు, ల్యాబ్ పరీక్షలు, ఆరోగ్య విద్య అంశాలపై తనిఖీ చేపట్టారు. పోలాకి పిహెచ్‌సి పరిధిలోని సమగ్ర సమాచారాన్ని రాబట్టి వాటిపై సమీక్ష చేపట్టారు. ఆస్పత్రి ప్రసవాలను పెంచాలని, టిబి కేసుల తనిఖీ శాతాన్ని పెంచాలని, ఎన్‌సిడిసిడి స్క్రీనింగ్ ప్రతి రోజూ చేయాలని ఆదేశించారు. పిహెచ్‌సిలో ప్రతి ఎంఎల్‌హెచ్‌పి నెలకు కనీసం 5 అనుమానిత టిబి శాంపిల్స్ పరీక్ష నిమిత్తం పిహెచ్‌సికి పంపాలని ఆదేశించారు. పిహెచ్‌సి ఆరోగ్య విస్తరణాధికారి డాక్టర్ నల్లి రవికుమార్‌ను జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిపై ప్రశ్నించి, సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్‌తో పిఎంఎస్‌ఎ గురించి చర్చించారు. కార్యక్రమంలో వాన సురేష్, డిపిఎంఒ ఈశ్వరమ్మ ,రత్నం ,రమ, సరిత, కమల ,రూప, ఝాన్సీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిని అందించరూ..

నందిగాం: స్థానిక ఎస్‌సి కాలనీలో తాగునీటిని కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి పాలిన సాంబమూర్తి, ఎం.దాలయ్య, యశోద, సుందరమ్మ, కోరారు. ఎంపిడిఒ హెచ్‌డి రమణమూర్తిని సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులతో ముఖాముఖి నిర్వహిస్తున్న సిబ్బంది

ప్రకృతి సాగు రైతులతో ముఖాముఖి

ఆమదాలవలస : మండలంలోని నిమ్మతొర్లాడలో ప్రకతి వ్యవసాయ విభాగం రీజనల్ రాష్ట్ర అధికారులు ప్రకాష్, హేమసుందర్ ప్రకృతి సాగు చేస్తున్న రైతులతో సోమవారం ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఎంత ఆసక్తితో ఉన్నారో? ఇంకా పూర్తిగా గ్రామంలో ఎంత మొత్తం విస్తీర్ణంలో నవధాన్యాల సాగు చేస్తున్నారో? పూర్తిగా ప్రకృతి సేద్యంలోకి మారడానికి రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పలువురు రైతులు మాట్లాడుతూ ప్రకృతి సేద్యాన్ని మేము చాలా ఆసక్తితో చేస్తున్నామని, మార్కెట్‌ను కల్పిస్తే మేము మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రకృతి సేద్యం పూర్తి విస్తీర్ణంలో చేస్తామని వారికి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు జిల్లా మేనేజర్ రేవతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా కానుకల భద్రతపై సమీక్ష

ఇచ్ఛాపురం: ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించనున్న జగనన్న విద్యా కానుకల కిట్లు భద్రపరచడానికి అవసరమైన కమిటీల ఏర్పాటుపై ఎంఇఒ అప్పారావు, ఎపిఎం ప్రసాదరావు అధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జెవికె కిట్స్‌ని ఈ ఏడాది ప్రతిష్టాత్మకంగా అందించాలనే యోచిస్తోందన్నారు. అందులో భాగంగానే ఎస్ఎస్ఎ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎంఐఎస్ కో-ఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్‌లు, సిఆర్‌పిలు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్‌లతో కమిటీలను ఏర్పాటు చేసి, అవసరమైన సలహాలు, సూచనలు అందించారు.